క్లుప్తంగా

ఘనంగా విగ్రహప్రతిష్ఠాపన


పూజలు చేస్తున్న భక్తులు

కోనరావుపేట: మండలకేంద్రంలో పోచమ్మ విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పోచమ్మ ఆలయాన్ని పునఃప్రతిష్ఠించారు.సర్పంచ్ పోకల రేఖ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో బాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు తీస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో మంచికట్ల శ్రీనివాస్ ఆద్యగోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్ హాజరై ప్రత్యేకపూజలు చేశారు. ఈ వేడుకల్లో అలువాల నిత్యానందం, మంగిలిపల్లి శంకర్, గూడూరి శంకర్ పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన


పంటలను పరిశీలిస్తున్న ఎంఏవో ప్రణిత

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్‌లో శనివారం ఎంఏవో ప్రణిత యాసంగిలో పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పొలాల్లో మోగిపురుగు ఆశించడం లేదా సల్ఫైడ్ దుష్ప్రభవాలు కలిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మోగిపురుగు నివారణ చర్యలు వాడాల్సిన పురుగు మందులపై అవగాహన కల్పించారు. ఆమె వెంట ఏఈఓ శ్రీదేవి ఉన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఇల్లంతకుంట: ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర గవర్నర్ తమిళిసైపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, సీఎం కేసీఆర్‌కు మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న కౌశిక్‌రెడ్డిపై అనర్హత వేటువేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంతోష్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.

న్యాక్ మెయిల్‌కు స్పందించండి

వేములవాడఅర్బన్: డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం న్యాక్ అక్రిడిటేషన్ సాధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అభ్యాసన సహాయకేంద్రం కో ఆర్డినేటర్ తిరుకోవెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు న్యాక్‌నుంచి మెయిల్ వస్తుందని, 20 ప్రశ్నలతో కూడిన మెయిల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు. విద్యార్థులు కనీసం రెండు రోజులకు ఒకసారి మెయిల్ చూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అనుమానాలున్న అభ్యాసన సహాయ కేంద్రంలో సంప్రదించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్‌లో శనివారం పలువురు లబ్దిదారులకు ఎంపీపీ పడిగెల మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాసిరెడ్డి అవినాశ్‌రెడ్డి, ఎంపీటీసీ బైరినేని రాము, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజన్న, పూర్మాని లింగారెడ్డి, ఆర్ఐ మధు, నాయకులు రేగుల అనీల్, రోజ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి


డైరీ ఆవిష్కరిస్తున్న డీఈఓ రాధాకిషన్

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాలోని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు డీఈవో రాధాకిషన్‌కు విన్నవించారు. శనివారం యూటీఎఫ్ డైరీని ఆవిష్కరించి వినతిపత్రం అందించారు. ఉమ్మడి జిల్లాలో నియామకమైన భార్యభర్తలకు సీనియారిటీ జాబితాలో చేర్చాలని కోరారు. పండిట్, పీఈటీలకు జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులలో తప్పనిసరిగా ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేశ్, జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా కార్యదర్శులు పాలాస మల్లేశం, ఆడెపు శివకుమార్, పాముల స్వామి, కొత్వాల్ ప్రవీణ్, గుగులోతు తిరుపతిజాదవ్, జిల్లా బాధ్యులు రవి, వద్యారం మధుసూదన్, మొలిగె శంకర్, సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు అందిపెల్లి నారాయణ, రమాకాంత్ పాల్గొన్నారు.

ఆరోగ్య 'యోగ'ం

- ఆసనాల అభ్యసనతో మానసిక ప్రశాంతత
- ఒత్తిడి నుంచి విముక్తి
- యోగాసానాలపై జనం ఆసక్తి

సండే స్పెషల్





సిరిసిల్ల కొత్త చెరువు వద్ద ఉదయం యోగా సెంటర్‌లో శిక్షణ పొందుతున్న సభ్యులు



సిరిసిల్లఅర్బన్: ప్రస్తుత ఉరుకుల, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకునేంత తీరక దొరకడం లేదు. దీనికి తోడు ఆహారపు అలవాట్లు, అభిరుచులు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో మానసిక ఒత్తిడితో పాటు, ఆనారోగ్యం పాలవు తున్నారు. ఆరోగ్యకరమైన జీవితం కోసం వాకింగ్, జిమ్ ఇతర వ్యాయమాలు చేస్తున్నారు. ప్రస్తుతం యోగాపై ప్రజల్లో అవగాహన కలగడంతో యోగా వైపు మక్కువ చూపుతున్నారు. యోగా చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. చిన్నారులు, పెద్దలు, యువ త, వృద్ధులు, మహిళలతో పాటు యోగా చేయడానికి ముందుకు వస్తున్నారు. యోగాను నిత్య జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుంటున్నారు.

యోగా సర్వరోగ నివారిణి





ప్రస్తుతం యోగా సర్వరోగ నివారిణిలా మారింది. అన్నివర్గాల ప్రజలు యోగాతో పాటు జిమ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు, ఆసనాలపై ఆసక్తి చూపిస్తున్నారు. యోగాతో శారీరక, మానసిక ధృడత్వం కలిగించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు, దీర్ఘకాలిక సమస్యలు దూరం అవుతున్నాయి. బీపీ, షుగర్, బరువు తగ్గడం తదితర రోగాలు నయం అవుతున్నాయి. మందులు వాడకం బదులుగా యోగా సాధనతో ఎన్నోరోగాలను నయం చేయొచ్చని పలువురు యోగా శిక్షకులు తెలుపుతున్నారు.

ఆసనాలతో ఆరోగ్యం



ప్రస్తుత సమాజంలో యోగాపై ప్రజల్లో ప్రాముఖ్యత పెరుగుతూ వస్తోంది. శారీరక ప్రయోజనాలతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో మంది యోగాపై దృష్టిసారిస్తున్నారు. కరోనా తర్వాత మరింత ఆదరణ పెరుగుతూ వస్తోంది. యోగాసానలతో భిన్నమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఒక్కో సమస్యకు ఒక్కో ఆసనాన్ని చేయాలి. ఉత్థాపాదా, వృక్ష, భుజంగా, సర్వాంగా, మత్స్య, చక్ర, త్రికోణ, వజ్ర, పద్మ భుజంగ, మార్జాల తదితర ఆసనాలను సాధన చేస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చని యోగా గురువులు చెబుతున్నారు.

ఏకాగ్రతకు ఏకైక ఆయుధం యోగా



ఎనిమిదేళ్లుగా యోగా శిబిరం ఏర్పాటుచేసి శిక్షణ ఇస్తున్నాను. ఏకగ్రాత పెరగాలంటే యోగా అవసరం. అన్ని వయస్సులవారు యోగా చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు తగ్గడంతో పాటు, ఆనందమైన జీవితాన్ని పొందుతున్నారు. దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతున్నాయి.

– ఎలిగేటి కృష్ణ, యోగ శిక్షకుడు

యోగాతో ఎంతో మేలు



యోగాతో శారీరక, మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యానికి ఎన్నోరకాల ప్రయోజనాలు చేకూరుతాయి. వాకింగ్, జిమ్‌తో పాటు యోగా నేర్చుకునే వారి సంఖ్య పెరుగుతోంది. నిత్యం యోగాసానాలు చేస్తుండడంతో ఆరోగ్య జీవితం పొందవచ్చు.

– రమణ, యోగా శిక్షణ అధ్యక్షుడు

సంపూర్ణ ఆరోగ్యం



కొంతకాలంగా యోగా సాధన చేస్తున్నాను. ఆరోగ్య సమస్యలు తగ్గుతున్నాయి. యోగా శిక్షణతో నాటి నుంచి క్రమంగా బరువు తగ్గుతూ వచ్చాను. ఎలాంటి ఆనారోగ్య సమస్యలున్న యోగాతో తగ్గుతాయి. ప్రశాంతమైన జీవితానికి యోగా క్రమం తప్పకుండా చేయాలి.

– మచ్చ వేణు,

దళితబంధు పథకం సద్వినియోగం చేసుకోవాలి

వీర్నపల్లి: మండలంలోని రంగంపేటలో కుమ్మరి దేవయ్యకు దళితబంధు పథకంలో మంజూరైన యూనిట్‌ను జెడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూలా, సర్పంచ్ నందగిరి లింగం, ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం ప్రారంభించి మాట్లాడారు. లబ్ధిదారులు దళితబంధు యూనిట్లు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీ కో ఆప్షన్ చాంద్‌పాషా, మండలకన్వీనర్ సాగర్, మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు కళా, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపీటీసీలు నక్క రేణుక హన్మండ్లు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవేందర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

వీర్నపెల్లి మండలం గర్జనపల్లి వైస్‌ఎంపీపీ హేమ భర్త ఈసంపల్లి దేవేందర్ అలియాస్ వీరప్పన్ గుండెపోటుతో మృతిచెందగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. దేవేందర్ ఫొటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. దేవేందర్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. జెడ్పీటీసీ కళావతి, ఎంపీపీ మాలోత్ భూలా, ఎంపీటీసీ అరుణ్‌కుమార్, సర్పంచుల ఫోరం కన్వీనర్ ఎడ్ల సాగర్, వైస్ కన్వీనర్ బోయిని రవి, సెస్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా కోఆప్షన్ మెంబర్ చాంద్‌పాషా, అన్నిగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఎస్పీ సంతకాల సేకరణ

కోనరావుపేట/చందుర్తి: బీసీ రిజర్వేషన్ల పెంపునకు, చట్టసభల్లో 52శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం కోటిసంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కోనరావుపేట బీఎస్పీ మండలాధ్యక్షు డు కుమ్మరి దేవదాస్, చందుర్తి మండలాధ్యక్షు డు కోరుట్ల రమేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల ను ంచి సంతకాలు సేకరించారు. బీఎస్పీ నాయకు లు కత్రోజ్ల దేవరాజు, దొబ్బల నరేశ్, లక్ష్మణ్, కన్నం బాలరాజు, అభిషేక్, మేర్గు శంకర్, బొర్రస్వామి, ప్రవీణ్, ప్రమోద్ పాల్గొన్నారు.

హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో బీసీ హాస్టళ్లను సందర్శించిన నాయకులు
- వసతుల కల్పన, విద్యార్థుల ఇబ్బందులపై ఆరాతీసిన నాయకులు


మాట్లాడుతున్న రంజిత్‌కుమార్


కోనరావుపేటలో మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్: శిథిలావస్థలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ అన్నారు. శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో బీసీ హాస్టళ్లను సందర్శించి మాట్లాడారు. పక్కా భవనాలు లేక హాస్టళ్లలో మెరుగైన వసతులు లేక విద్యార్థులు ఇ బ్బందులు పడుతున్నారన్నారు. జైళ్ల కంటే హీనంగా హాస్టళ్లు ఉన్నాయని, నాణ్యత లేని ఆహారం తింటూ విద్యార్థులు ఆనారోగ్యం పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హాస్టళ్లకు పక్కాభవనాలు నిర్మించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లోపెల్లి రాజు, లోకేశ్, విజయ్, కార్తీక్, హేమంత్, తరుణ్ మని, అవేజ్, వివేక్, వినాయక్, పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

కోనరావుపేట: మండలకేంద్రంలోని కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్కె నాగరాజు కోరారు. కోనరావుపేట ప్రభుత్వ కళాశాలను శనివారం సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల సమయానికి బస్సులు రావడంలేదని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలలో తాగునీటి సౌకర్యం లేదన్నారు. అధికారులు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నాయకులు సుమంత్, సచిన్, అనిల్. చందు, చరణ్, శివసాయి, మనోహర్, ప్రశాంత్, అరవింద్, జగన్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


తంగళ్లపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సాక్షి ఎఫెక్ట్..

తంగళ్లపల్లి: మండలంలోని 14 గ్రామాలకు చెందిన 68 మంది కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి చెక్కులు మంజూరైనప్పటికీ ప్రజాప్రతినిధుల సమన్వయలోపంతో చెక్కుల పంపిణీ నిలిచిపోయిందని తెలుపుతూ 'సమన్వయ లోపం.. లబ్ధిదారులకు శాపం' శీర్షికతో శనివారం 'సాక్షి' ప్రచురించిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. హుటాహుటిన శనివారం తంగళ్లపల్లి మండలకేంద్రంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 'సాక్షి'కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుల పంపిణీలో ఎంపీపీ పడిగెల మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల, సర్పంచ్ అంకారపు అనిత, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఆర్ఐ మధు, బీఆర్ఎస్ నాయకులు రాజన్న, రాజు, నిర్మలమ్మ, రమణారెడ్డి, సంధ్యారాణి, రామాగౌడ్, శ్రీనివాస్, హమీద్, అబుబాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భాషా పండితుల సేవలు బంద్

సిరిసిల్లకల్చరల్: పదోన్నతులు, బదిలీల్లో భాషా పండితులకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబావుటా ఎగరేస్తున్నారు. ఫిబ్రవరి 1 నుంచి 9,10వ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పడం నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పండిత జేఏసీ పిలుపుతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లాశాఖ బాధ్యులు గోనె బాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం డీఈవో రాధాకిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వేణుమాధవ్, వెంకటయ్య, మేడికాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా నిలవాలి

సిరిసిల్లఅర్బన్: చిన్నవయస్సులో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ ఖానాపురం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో అనాథ పిల్లలను కలిసి వారితో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అనాథపిల్లలకు అండగా ఉంటామని, పాఠశాలలు, ఇల్లు లేని వారికి ఇళ్లు కట్టిస్తామని మాటఇచ్చి మరిచారన్నారు. అనాథ పిల్లల సమస్యల పరిష్కారానికి ఈనెల 30న హైదరబాద్‌లో నిర్వహించే అనాథ పిల్లల అరిగోస దీక్ష చేపడుతున్నామని కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అభిలాశ్, లలిత, రేణుక, రవళి, శేఖర్, రవికుమార్, తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ..

ముస్తాబాద్: మేజర్ పంచాయతీలో అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వార్డు సభ్యులు పల్లె సత్యం, సతీశ్,వెంకటేశ్ అన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులు నిర్మాణాల అనుమతులలో ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని పేర్కొన్నారు. ఇళ్లు నిర్మించుకునే వారికి ఇచ్చే ఆన్‌లైన్ రశీదులు ఒకటిగా ఉంటే.. అసలు మరోకటిగా ఉందన్నారు. పంచాయతీ పాలకవర్గం, సర్పంచ్‌లకు తెలియకుండా అనుమతులు ఇస్తున్నారన్నారు. దీనిపై కార్యదర్శి రాజు మాట్లాడుతూ నిబంధనల మేరకు అనుమతులు ఇచ్చామని, ఇళ్లు నిర్మించుకునే వారు ఆన్‌లైన్‌లో నగదు చెల్లిస్తున్నారన్నారు.

ఘనంగా పెద్దమ్మ,పెద్దిరాజుల కల్యాణం

ముస్తాబాద్: మండలంలోని బట్టోనితాళ్లలో శ్రీపెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీపెద్దిరాజు ఎదుర్కొళ్లు.. పెద్దపట్నం అలరించింది. అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. రెండు రోజులు నిర్వహించే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లుచేశామని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. సర్పంచ్ కిషన్‌రావు, మాజీ సర్పంచ్‌లు బాపురావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక

ఏబీవీపీ నూతన కమిటీ

గంభీరావుపేట: మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా భాను, కోకన్వీనర్‌గా నవీన్, డిగ్రీ కళాశాల అధ్యక్షుడిగా మనోజ్, కార్యదర్శిగా రాజేశ్, సంయుక్త కార్యదర్శిగా షారుక్, ఉపాధ్యక్షుడిగా అజయ్ కార్యవర్గ సభ్యుడిగా కార్తీక్, జూనియర్ కళాశాల అధ్యక్షుడిగా సాయికృష్ణ, కార్యదర్శిగా గణేశ్, సంయుక్త కార్యదర్శిగా అరవింద్ ఎన్నికయ్యారు.

నూతన నియామకం

గంభీరావుపేట: సమాచార హక్కు కార్యకర్తల సంఘం జిల్లా కన్వీనర్‌గా గంభీరావుపేట మండలం కొళ్లమద్ది గ్రామానికి చెందిన అన్వర్ అలీ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రవీణ్ శనివారం నియామకపు ఉత్తర్వులు అందించారు.

ఏబీవీపీ మండల కమిటీ ఎన్నిక

కోనరావుపేట: ఏబీవీపీ మండల కన్వీనర్‌గా పూజం కార్తీక్, కోకన్వీనర్‌గా ధర్ర నాగరాజును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. కార్యకర్తలుగా యశ్వంత్, కార్తీక్, సంజయ్, భారత్, శివకుమార్, మహర్షి, ప్రసాద్, ప్రణయ్, అభిషేక్, వివేకానంద, వర్ధన్, హరీశ్, మహేశ్, వరుణ్ తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ల నియామకం..


ఎన్నికైన శ్రీనివాస్, రాజం

ఎల్లారెడ్డిపేట: ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల కన్వీనర్లుగా శ్రీనివాస్, రాజంను నియమించినట్లు జిల్లా కోఆర్డినేటర్ కానాపురం లక్ష్మణ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్‌గౌడ్ ఆదేశాలతో ఎల్లారెడ్డిపేటకు నేరెళ్ల శ్రీనివాస్, వీర్నపల్లి మండలానికి వద్దూరి రాజంను నియమించినట్లు తెలిపారు.

ఆర్‌టీఐ హెచ్‌ఆర్సీ క్యాలెండర్ ఆవిష్కరణ

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో ఆర్‌టీఐ హెచ్‌ఆర్సీ క్యాలెండర్‌ను తహసీల్దార్ మునీందర్, ఎస్సై వెంకటేశ్వర్లు శనివారం ఆవిష్కరించారు. ఆర్‌టీఐ హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షురాలు అలేఖ్య, మండల అధ్యక్షుడు మెంగాని రాజు, సర్కార్‌రెడ్డి, నయీం, చిరంజీవి, పెద్దిగారి దేవరాజు, రవీందర్, మామిండ్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.


నియామకం

తడగొండ గౌడ సంఘం కార్యవర్గం



బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉయ్యాల రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా ఉయ్యాల లచ్చయ్య, ఉపాధ్యక్షులుగా బండారి మహేందర్, కార్యదర్శిగా బత్తిని లస్మయ్య, ప్రధానకార్యదర్శిగా బత్తిని మల్లయ్య, కోశాధికారిగా చింతలకోటి లచ్చయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, కాసారపు శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

లారీ అసోసియేషన్ కార్యవర్గం



కోనరావుపేట: మండల లారీఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షుడిగా జవ్వాజి తిరుపతిగౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఏర్పాటైన అసోసియేషన్ కార్యక్రమానికి వేములవాడ ఏఎంసీ చైర్మన్ ప్రభాకర్‌రావు, సర్పంచ్ వెన్నమనేని వంశీకృష్ణరావు హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా సంకినేని రాజేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శిగా సంకినేని సందీప్‌రావు, కోశాధికారిగా నూగూరి గణేశ్, రాజేందర్ సభ్యులుగా గొర్రె సుధాకర్, మేర్గు శంకర్, జవ్వాజి శేఖర్, మూడపెల్లి పర్శరాములు ఎన్నికయ్యారు

అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న జిందం కళ

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల పట్టణంలోని 13వ వార్డులో మహిళా సమైక్య సంఘాల పొదుపుసంఘం భవనం అదనపు నిర్మాణాలకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ భూమిపూజ చేశారు. అనంతరం 29వ వార్డులోని శ్రీ ఆది జగద్గురు శంకరాచార్య ఆశ్రమ వార్షికోత్సవానికి హాజరై పూజలు చేశారు. మున్సిపల్ కమిషన్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు ఉన్నారు.

అవినీతికి పాల్పడితే ఎలాంటి చర్యలకైనా సిద్ధం


మాట్లాడుతున్న సర్పంచ్, గ్రామస్తులు


కోనరావుపేట: గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎలాంటి చర్యలకైనా సిద్ధమని సర్పంచ్ మల్యాల దేవయ్య, వార్డుసభ్యులు అన్నారు. కొండాపూర్‌లో రూ.25 లక్షలు దుర్వినియోగమైనట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. సమాచార హక్కుచట్టం విషయంలో తామెవరినీ బెదిరించలేదని, తాము చంపుతామని బెదిరించామని, కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టడం దారుణమన్నారు. తాము రూ.25 లక్షల అవినీతికి పాల్పడినట్లు ఆధారాలతో ప్రజల ముందు నిరూపించాలని, ఆరోపణలు నిజమైతే ప్రజలు విధించే ఎలాంటి శిక్షకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్‌గౌడ్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



వేములవాడరూరల్: మండలంలోని వట్టెంల, అచ్చన్నపల్లి గ్రామాల నుంచి దాదాపు 50 మంది బీజేపీలో చేరినట్లు ఎంపీపీ బండ మల్లేశం తెలిపారు. శనివారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో చేరినట్లు ఆయన తెలిపారు.దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, గోపు బాలరాజు, చెట్టిపల్లి రవికిషోర్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల పట్టణంలోని 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మధుకర్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు వెంకంపేట, పాతబస్టాండ్, సర్దార్‌నగర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేములవాడ: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఏరియా, భీమేశ్వారాలయం వీధి, బద్దిపోచమ్మవీధి, మెన్‌రోడ్డు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెస్ ఏఈ సుష్మ తెలిపారు. జాతర పనుల్లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నామని, సెస్ వినియోగదారులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.